॥ "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... ॥ (12.10.2020)

01. పల్లవి : రాముడు రాఘవుడు రవికులుడితడు ।
భూమిజకు పతియైన పురుష నిధానము ॥ ॥ రాముడు ॥

02. చరణం : అరయ పుత్రకామేష్టియందు పరమాన్నమున ।
పరగ జనించిన పరబ్రహ్మము ।
సురల రక్షింపగ అసురుల శిక్షింపగ ।
తిరమై ఉదయించిన దివ్యతేజము ॥ ॥ రాముడు ॥

03. చరణం : చింతించే యోగీంద్రుల చిత్త సరోజములలో ।
సంతతము నిలిచిన సాకారము ।
వింతలుగా మునులెల్ల వెదకిన యట్టి ।
కాంతుల చెన్ను మీరిన కైవల్య పదము ॥ ॥ రాముడు ॥

04. చరణం : వేద వేదాంతములందు విజ్ఞాన శాస్త్రములందు ।
పాదుకొన పలికేటి పరమార్థము ।
పోదితో శ్రీ వేంకటాద్రి పొంచి విజనగరాన ।
ఆదికి అనాదియైన అర్చావతారము ॥ ॥ రాముడు ॥

- - -